నేడే సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-చింతపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా సర్వసభ్య సమావేశం నేడు చింతపల్లిలో నిర్వహించనున్న శుభ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులంతా విధిగా హాజరుకావాలని సిపిఐ పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. శుక్రవారం చింతపల్లి వచ్చిన ఆయన ఆ పార్టీ చింతపల్లి, జికెవీధి మండలాల కార్యదర్శులు పేట్ల పోతురాజు, కంకిపాటి సత్తిబాబు లతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో పార్టీనీ మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.ప్రసాద్ లు విచ్చేయుచున్నందున జిల్లా లోని పార్టీలో అన్ని విభాగాలకు సంబంధించిన శ్రేణులు, అభిమానులంతా విధిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సోలార్ పీడబ్ల్యూఎస్ పైపులైన్ మరమ్మతుకు చర్యలు

విశాలాంధ్ర-అనంతగిరి : టోకూరు పంచాయతీ తెంతెలిగుడ బోడగుడ గ్రామాల్లో సోలార్ రిపేర్లు అవ్వడంతో సర్పంచ్ కిల్లో మోస్య పంచాయతీ కార్యదర్శి లావణ్య మాజీ సర్పంచ్ సారా దొన్నుతో కలిసి దగ్గర నుండి రిపేర్ చెయించాడం జరుగుతోంది తెంతెలిగుడ గ్రామంలో మోటర్ రిపేర్ బోడగుడ గ్రామంలో డ్రై చెట్ రిపేర్లు అయింది మోటర్ పూర్తిగా కాలిపోవడం రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో మరమ్మతు చెయిస్తామని స్థానిక సర్పంచ్ కిల్లో మోస్య తెలిపారు పంచాయతీ పరిధిలోని ఇంకా ఏ గ్రామంలో మంచినీటి సమస్య ఉన్నట్లు అయితే తమ దృష్టికి తీసుకొస్తే 24 గంటల్లో మరమ్మతులు చెయించాడం జరుగుతోందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కిల్లో క్రిష్ణ కిల్లో స్వామి వెల్ఫేర్ అసిస్టెంట్ పంచాడి త్రినాథ్ గెమ్మెల మహేష్ కొర్రా సోమన్న గిరిచైత్య సంస్థ డైరెక్టర్ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.4.14 లక్షలు తక్షణ సాయం

విశాలాంధ్ర-కూనవరం : పురిటి బిడ్డను కాపాడేందుకు తక్షణమే స్పందించి నాలుగు లక్షల రూపాయలను మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌కు తామెంతో రుణపడి ఉంటామని కాచవరం గ్రామానికి చెందిన మేడి శ్రీనివాస్ శ్రీలత దంపతులు అంటున్నారు.ఈ నెల 22న భద్రాచలంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శ్రీలత మగ బిడ్డ కు జన్మనివ్వగా పురిటిలోనే బిడ్డ ఆరోగ్య పరిస్థితి సీరియస్‌గా ఉందని వైద్యులు చెప్పారు.వెంటనే ఖమ్మం తీసుకెళ్లినప్పటికీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో అక్కడనుంచి విజయవాడ ఆంధ్ర హాస్పిటల్‌కి తీసుకెళ్లారు.వైద్యానికి 4 లక్షలు పైగా ఖర్చు అవుతుందని అక్కడ వైద్యులు చెప్పారు.విషయం తెలుసుకున్న తెదేపా నాయకులు గడేసుల రంజిత్ వెంటనే నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్ళగా తక్షణమే స్పందించిన మంత్రి లోకేష్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 4.14లక్షలు మంజూరు చేసి, తమ కుటుంబానికి అండగా నిలవడం జరిగిందని, ప్రస్తుతం శిశువు ఆరోగ్య స్థితి నిలకడగా ఉందని శ్రీనివాస్ చెప్పారు.

మండలంలో పంచాయతీరాజ్ డైరెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం చావడికోట పంచాయతీ బంద గ్రామంలో ఢిల్లీ నుండి వచ్చిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ పంచాయతీ రాజ్ డైరెక్టర్ రామిట్ మౌర్య బృందం శుక్రవారం పర్యటించారు. గ్రామ ప్రజలు గిరిజన సంప్రదాయల నృత్యాలతోవారికీ స్వాగతం పలికారు. ముందుగా రామిట్ మౌర్య అక్కడ ప్రజలతో మాట్లాడగా పివిజిటి ప్రజలు పొందుతున్న అటవీ ఉత్పత్తులను కొండచీపురు, చింతపండు, జొన్నలు, బొబ్బర్లు, సామలు, మొదలకు పంటల గురించి,వెదురు కొమ్ములు, అడవి దుంపలు, చామకూర, గోంగూర, వంటి సాంప్రదాయ ఆహార అలవాట్ల గురించి పిటిజీలు డైరెక్టర్ కి వివరించగా, డైరెక్టర్ అటవీ ఉత్పత్తుల పెంపకం వాటి దిగుమతులు వాటిని గిరిజనులు ఎక్కడ ఎవరికి విక్రయిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆకు మామిడి కోట వారపుసంతను సందర్శించారు. ఏం కోటలో రంపచోడవరం ఐటీడీఏ పీవో నిర్వహిస్తున్న పీఎం జన్‌మన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈకార్యక్రమం ద్వారా గ్రామాల్లోవిద్యుత్, రోడ్, తాగునీరు, డ్రైనేజీ, కల్వర్టు వంటి అభివృద్ధి పనులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ రాఘవన్, డిఎల్‌డివో కోటేశ్వరరావు, ఎంపీడీవో ఏ.వీర కిషోర్, పరిపాలనాధికారి జయంతి, ఏపీవో రెడ్డి బాబు, ఇ ఓపిఆర్ డి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఊటగెడ్డల నీరే గిరిజనులకు దిక్కు...!

కలుషిత నీటిని త్రాగటం వలన వ్యాధులు ప్రబలే అవకాశాలు

గిరిజనులకు త్రాగునీరు అందించడం కష్టమా...

విశాలాంధ్ర-చింతపల్లి : ఉమ్మడి విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో సురక్షిత త్రాగునీరు కల్పిస్తున్నట్లు ప్రభుత్వాలు గొప్పలు చెప్తున్నాయి తప్ప ఆచరణలో అమలు కావడం లేదు. అనేక మారుమూల గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించక పోవడంతో గిరిజనులు సమీప పొలాల్లోని ఊటగెడ్డలే శరణ్యంగా మారాయి. కలుషితమైన నీటిని త్రాగడంతో గిరిజనులు పలు రకాల అనారోగ్యాలకు గురవుతున్నారు. మండలంలోని మారుమూల బలపం పంచాయతీ కోరుకొండ గ్రామంలో ఇప్పటివరకు రక్షిత త్రాగునీటి సౌకర్యం కల్పించలేదు. ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలు త్రాగునీటి సౌకర్యం కల్పించాయి. ఆ త్రాగునీటి పైపులు శిథిలావస్థకు చేరడంతో సక్రమంగా త్రాగునీటి సౌకర్యం అందటం లేదని గ్రామస్తులు వాపోయారు. కోరుకొండ గ్రామంలో సుమారు 25 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ గ్రామంలో ఇప్పటివరకు త్రాగునీటి బోరు, గ్రావిటీ, బావులు నిర్మించలేదు. దీంతో గ్రామానికి సమీపంలోని పొలంలోని ఊట గెడ్డలను ఆశ్రయించి కలుషిత త్రాగునీటిని ఉపయోగిస్తున్నారు. గ్రామంలోని వాగు నుంచి పొలంలోని ఊట గెడ్డ నుంచి వచ్చే నీటిని ఉపయోగిస్తున్నారు. దీంతో, పొలాల్లో సమీపంలో చెలమ నీటిని ఉపయోగించుకుంటూ దాహార్తిని తీర్చుకుంటున్నారు. ఊటగెడ్డల నీరు కలుషితంగా ఉండటంతో ఆయా గ్రామాల్లోని గిరిజనులు టైఫాయిడ్, మలేరియా, పచ్చకామెర్లు, కడుపునొప్పి, డయోరియా వంటి వ్యాధులకు గురవుతున్నారు. గ్రామాల్లో సురక్షితమైన త్రాగునీటి సౌకర్యం కల్పించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా చర్యలు తీసుకోలేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరి గ్రామాలలో త్రాగునీటి సమస్యపై దృష్టి సారించలేదు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో గ్రావిటీ పథకం నిర్మించి సురక్షితమైన త్రాగునీరు అందించాలని గిరిజనులు కోరుతున్నారు.

వన మహత్సంలో మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు అధికారులు

విశాలాంధ్ర-జికె వీధి : గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ పరిధి కొట్న పల్లి . వంచుల పంచాయతీ పరిధి ఏబలం కొడిసింగి గ్రామంలో వనమహోత్సం, వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో హార్టికల్చర్ విభాగం నుండి వనం-మనం పండ్ల మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించీ కాపాడుదామని ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి వైస్ సర్పంచ్ గుమ్మడి రాజు, శంకరమయ్య, సెక్రటరీ వెంకటేశ్వర్లు, డిడిఓ రాజ్యలక్ష్మి, లగే రామారావు, వనపల ఈశ్వరరావు, గుండ్లు రఘువంశి, పోత్తూరు కొండలరావు, మర్ల భూపతి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్సీని ఎమ్మెల్యే సందర్శన

ఎంపీటీసీ కృష్ణమూర్తిని పరామర్శ

విశాలాంధ్ర-జికే వీధి: పెదలవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పాడేరు శాసనసభ్యులు మత్స్యరాజు విశ్వేశ్వరరాజు సందర్శించడం జరిగింది. ఆస్పత్రిలో జరుగుతున్న సేవలు గురించి ఆరా తీయడం జరిగింది. స్వల్పకాలిక లకు అస్వస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తిని ఈ సందర్భంగా పరామర్శించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించడం జరిగింది. ఆసుపత్రి ఆవరణలో నీరు నిల్వ ఉండుటను గుర్తించి సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జికె వీధి మండల ఎంపీపీ బోయినకుమారి, స్థానిక సర్పంచ్ వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ దేవుడు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ పృథ్విష, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, పారామెడికల్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పూర్తి కాలేదు... నిధులు ఏమైనట్లు..?

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ

విశాలాంధ్ర-పాడేరు : పాడేరు మండలం మినుములూరు పంచాయతీ. మినుములూరు నుండి సంగోడి వరకు ఎంజిఎన్ఆర్ఈజిఈఎస్ శాఖ నిధులతో 1 1/2 కిలోమీటర్ రోడ్డుకు నిధులు అయితే మంజూరు అయింది .కానీ రోడ్డు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ ఉన్న చందంగ సంగోడి రోడ్డు ఉందని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: సంగోడి గ్రామంలో 1 1/2 కిలోమీటర్లు బీటీ రోడ్డు ఎంజిఎన్ఆర్ఈజిఈఎస్ నిధులతో మంజూరు అయితే రోడ్డు పూర్తి కాలేదు కానీ నిధులు ఏమైనాట్లు తెలియటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. 2022 సంవత్సరం నాటినుండి నేటి వరకు సంవత్సరానికి ఒక కాంట్రాక్టర్ మారుతూ, ఓ కాంట్రాక్ట్ వచ్చి మట్టి పనులు చేస్తే, ఇంకో కాంట్రాక్ట్ వచ్చి పైన క్రషర్ బూడిద వేస్తారు. పనులు అయిపోయిందంటూ బిల్లులు మార్చుకుంటూ చేతులు దులుపుకుంటున్నారు తప్ప మా రోడ్డు మాత్రం ఏ మాత్రం మార్పు జరగలేదని గ్రామస్తులు వాపోతున్నారు గతంలో ఏప్రిల్ నెల సోషల్ ఆడిట్లో మీటింగులో 40 లక్షల రూపాయలు నిధులు బీటీ రోడ్డు కోసం ఖర్చు పెట్టాం. బీటీ రోడ్డు పూర్తయిందా లేదా అని గ్రామసభలో అధికారులు చెప్తే తప్ప . మాకు తెలియదని తమ సంఘం నాయకులతో గ్రామస్తులు మాట్లాడడం జరిగింది. కనుక రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించి బీటీ రోడ్డు నిర్మాణం ఎందుకు ఆలస్యమైంది దీని కారణాలపై సరైన విచారణ జరిపించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని, సంగోడి 70 కుటుంబాలకు రోడ్ సౌకర్యం కల్పించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాసాల దేవేంద్రుడు, నీలయ దొర నూకరాజు, మాసాడ భీమారావు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

చింతూరు ఐటిడిఏ పీవోగా అపూర్వ భరత్

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు ఐటీడీఎ పీఓగా, సబ్ కలెక్టర్‌గా అపూర్వ భరత్ శుక్రవారం పదవి బాధ్యతలు చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో స్వీకరించారు.

ముమ్మరంగా వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని అరకు పంచాయతీ కేంద్రంలోని జాముగుడ జంక్షన్‌వద్ద శుక్రవారం స్థానిక పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ప్రతి ఒక్క వాహనాలకు సంబంధించి పేపర్లు, డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా లేదా అన్న దానిపై క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. చట్టవ్యతిరేక రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పదని పోలీసులు హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎంపీపీ పాఠశాలను తహసిల్దార్ తనిఖీ

విశాలాంధ్ర-గంగవరం : గొరగొమ్మి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తహసీల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహన్న భోజనం పథకం మెనూ ప్రకారం సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే వెంకటేశ్వర్లు దొర పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది నిరసన

విశాలాంధ్ర-బెలగాం : మూడవ రోజు శుక్రవారం ఉదయం 10 గంటలకు నుండి 11 గంటల వరకు స్థానిక జిల్లా ఆసుపత్రి వద్ద ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ కార్మికులు, సూపర్‌వైజర్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పనులు చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లను కాంట్రాక్టర్ల చేతుల్లో పెట్టడం వలన ప్రతి నెలా సక్రమంగా జీతాలు కూడా చెల్లించకుండా, పెరిగిన వేతనాలు ఇవ్వకుండా వర్కర్ల జీవితాలతో వారు ఆటలాడుకుంటున్నారని ఎఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆర్వీఎస్ కుమార్ మాట్లాడుతూ గత 3 నెలలుగా దశల వారీగా వేతనం కోసం, ఉద్యోగ భద్రత కోసం ఉద్యమాలు, శాంతియుత పద్ధతిలో నిరసన ధర్నాలు చేస్తున్నప్పటికీ దీనిపై సంబంధిత జిల్లా అధికారులు దృష్టి సారించకపోవడం లేదన్నారు. కార్మికుల కష్టార్జితం దాచుకున్న పిఎఫ్ డబ్బులు కూడా దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కొక్కరికి ఒక్కోవిధంగా పిఎఫ్ డబ్బులు కట్ చేస్తున్నారని, హెల్త్ కార్డులు ఇవ్వకుండా ప్రతి నెల ఇఎస్ఐ డబ్బులు కూడా దోచుకున్నారని మండిపడ్డారు. శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లు అందరికీ సెప్టెంబర్ 5వ తేదీలోగా బకాయి ఉన్న అన్ని నెలల జీతాలు చెల్లించాలని, జీఓల ప్రకారం జీతాలు పెంచాలని, 2021 జూన్ నెల నుండి రావాల్సిన వేతనానికి తగిన పిఎఫ్ డబ్బులు మొత్తం లెక్కలు చెప్తూ జమ చేయాలని, ఇఎస్ఐ కార్డులు ఇవ్వకుండా ప్రతి నెల ఇఎస్ఐ పేరుతో వేతనంలో కట్ చేసుకున్న డబ్బులు మొత్తం తిరిగి అందరికీ చెల్లించాలని ఈ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోతే పార్వతీపురంలో సెప్టెంబర్ 5వ తేదీ తరువాత నుండి నిరసనలు ఇంకా ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు సింహాద్రి దుర్గారావు, అలజంగి కుమారమ్మ, ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ సూపర్ వైజర్లు, వర్కర్లు, సంచాన శంకర్రావు, సుధీర్, ఎం. చంద్రమౌళి, ప్రసాద్, శ్రీను, మోహన్, శ్రీహరి, వెంకటరమణ, సూర్యారావు, గంగన్నదొర, బాబూరావు, ప్రతాప్, కుమారమ్మ, సుజాత, సత్యవతి, రవణమ్మ, పార్వతి, అర్ల, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో కలెక్టర్ శ్యాంప్రసాద్ పర్యటన

గర్భిణీల వసతి గృహం ప్రారంభం

పీఎం జన్‌మన్ గ్రామ సభ నిర్వహణ

వీడీవీకే కేంద్రాల పరిశీలన... టూరిజం అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర-సీతంపేట: మన్యంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పర్యటించారు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, అనంతరం దేవాలయం ఆవరణలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు. అనంతరం వైటిసి కేంద్రంలో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీల వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐ రిస్క్ గర్భిణీలకు ఈ వసతి గృహం ద్వార పౌష్టికాహారం మరియు ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుంది అన్నారు. అనంతరం పనసగూడలో ఏర్పాటు చేసిన పిఎం జన్మన్ గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని పివిటిజి గిరిజనులకు ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం గూర్చి ఆదివాసీలకు అవగాహన కల్పించారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి 11 కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, అందరికీ పక్క గృహాలు, జీవనోపాదులు మెరుగుపరచడం, ఉచిత రేషన్, ఉచిత వంటగ్యాస్, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జనతన యోజన పథకాలను అందించడం జరుగుతుంది అన్నారు. అనంతరం పీఎం జన్మల్లో భాగంగా దిబ్బగుడా గ్రామాన్ని ప్రత్యేక పివిటిజి గ్రామంలో గుర్తించిన నేపథ్యంలో కలెక్టర్ గ్రామంలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. గ్రామంలో వీడీవీకే కేంద్రాన్ని పరిశీలించారు, గ్రామస్తులకు పసుపు యూనిట్ మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, సీతంపేటలో ఎన్టీఆర్ అడ్వాన్చర్ పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు, పిఎంఆర్సి మ్యూజియం, తురాయిపు వలస ఉద్యానవన పారాన్ని సందర్శించారు. అనంతరం ఆడలి వ్యూ పాయింట్ సందర్శించి అభివృద్ధి కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. అనంతరం మళ్లీ సిఓఈ కళాశాల, గురుకుల పాఠశాల సందర్శించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఇన్చార్జ్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.వి రమణ, ఏపీవో చినబాబు, జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి కె విజయ పార్వతి, డిడి అన్నా దొరై ఎంపీడీవో గీతాంజలి, ఈఈ సింహాచలం, ఏరియా ఆసుపత్రి సూపరిటెంట్ శ్రీనివాసరావు, అటవీశాఖ అధికారి తవిటినాయుడు, ఐసిడిఎస్ పిఓ రంగలక్ష్మి, తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముఖలింగం, ఐటిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ ఇమరిక పవన్, అధికారులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : కలెక్టర్

విశాలాంధ్ర-బెలగాం : ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ సమీపంలో గల ఆర్.సి.ఎం సెయింట్ పీటర్స్ స్కూల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకూ సాగిన ఎయిడ్స్, హెచ్ఐవిపై అవగాహనా చైతన్య ర్యాలీని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి అనేది లైంగిక కార్యకలాపాలు ద్వారా మాత్రమే ఇతరులకు సంక్రమిస్తుందని, కలిసి భోజనం చేయడం వల్లగానీ, కలిసి తిరగడం వల్ల గానీ, కరచాలనం వల్ల గానీ వ్యాధి సంక్రమించదని వివరించారు. హెచ్ఐవీ వైరస్ సోకడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి బలహీనమవుతుందని, హెచ్ఐవీ వైరస్ సిడి4 కణాలను నాశనం చేస్తుందన్నారు. ఈ వైరస్ సోకిన తర్వాత ఎలాంటి లక్షణాలు కనపడుతాయి, వ్యాధి ఎలా వ్యాపి చెందుతుంది, రాకుండా ఏజాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు అవగాహనా కల్పించడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ 5కె రెడ్ రన్ మారథాన్ లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. గెలుపొందిన వారిని సెప్టెంబర్ 3న జరగబోయే రాష్ట్రస్థాయి మారథాన్ పోటీలకు పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కోన శశిధర్ నియామకం

విశాలాంధ్ర-పార్వతీపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం ప్రతీ జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈఉత్తర్వులలో 2003వ సంవత్సరం సివిల్స్ బ్యాచ్ కి చెందిన కోన.శశిధర్ , ప్రభుత్వ కార్యదర్శి, పాఠశాల విద్యా శాఖ గారిని పార్వతీపురం మణ్యం జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించారు. రాష్ట్రంలోని 26 మంది ఐఏఎస్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

సెప్టెంబర్ 2న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు

మండలంలో పలు సేవా కార్యక్రమాలు... సమన్వయకర్త రిషివర్ధన్ వెల్లడి

విశాలాంధ-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో సెప్టెంబర్ 2న జనసేన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మక్కువ మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషివర్ధన్ తెలిపారని మండల ఉపాధ్యక్షులు వెంపడాపు సుగుణేశ్వరరావు ,కోటి తెలిపారు. సెప్టెంబర్ 2న మక్కువ సెంటర్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహణ, ఉదయం 10 గంటలకు చినబోగిలి జంక్షన్ నుండి ఇండియన్ పెట్రోల్ బంక్ వరకు బైక్ ర్యాలీ, 11 గంటలకు కేక్ కటింగ్,మధ్యాహ్నం 12 గంటల నుండి 1500 మందికి ఉచిత భోజనం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. భోజన కార్యక్రమం అనంతరం 1: గంటకు మండల కేంద్రంలో గల పలు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రోగులకు పళ్ళు పంపిణీ చేసిన అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మక్కువ మండలం లో ఉన్న జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు అంతా పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని మక్కువ మండల ఉపాధ్యక్షులు వెంపడాపు సుగుణేశ్వరరావు కోటి. కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

డిఐజి గోపీనాథ్‌కు స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం : విశాఖపట్నం రేంజ్ డిఐజిగా బాధ్యతలు చేపట్టిన గోపీనాథ్ జట్టీ శుక్రవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లాకు మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా ఆయనకు జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి పూల బొకేను అందజేసి ఘనస్వాగతం పలికారు. ఆయనతోపాటు అదనపు ఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్,పార్వతీపురం ఏఎస్పీ సురాన అంకిత మహావీర్లు కూడా డిఐజి గోపీనాథ్ జట్టీకి పూలమొక్కలను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అయనకు పోలీస్ సిబ్బంది గౌరవ వందనం అందజేశారు.

సీతంపేట ఐటిడిఎ డిడి ఆఫీసును కొనసాగించాలి

కలెక్టర్‌కి ఆదివాసీ జేఏసీ సంఘాలు వినతి

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ ఆధ్వర్యంలో పనిచేస్తున్నటువంటి ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించిన డిడి కార్యాలయాన్ని ఇటీవలే శ్రీకాకుళం జిల్లాకి బదిలీ చేయాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీతంపేట వైటిసిలో ఆదివాసీ జేఏసీ (సంఘాల) నాయకులు కలెక్టర్ శ్యాంప్రసాద్‌ని కలిసి వినతిని సమర్పించడం జరిగింది. డిడి కార్యాలయం శ్రీకాకుళం బదిలీ జరిగినట్లయితే ఇక్కడ ఏజెన్సీ ఆదివాసీలకు అన్నివిధాలుగా ఇబ్బందులు ఏర్పడతాయని, కలెక్టర్‌కి తెలియజేయడం జరిగింది. ఇదే విషయాన్ని పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయ కృష్ణకు కూడా వివరించడం జరిగింది. వినతి ఇచ్చిన కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు రామ్మోహన్, పురుషోత్తం, విశ్వనాథం, మోహన్ పాల్, చిరంజీవిలు, నరేష్, చందు, వెంకీ, అప్పారావు, రామస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

వన మహోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర- పాచిపెంట : ఉపాధి హామీ ఏపీవో సత్యనారాయణ ఆధ్వర్యంలో పాచిపెంట మండలంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద గ్రామ సచివాలయాల వద్ద ఇతరాత్ర ప్రభుత్వ కార్యాలయాలు వద్ద మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు పచ్చదనంతోనే సాధ్యమని ఏపీవో సత్యనారాయణ అన్నారు చెట్ల ద్వారా అందించే ఆక్సిజన్ మానవ జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జెఈ అల్లువాడ గోపాలకృష్ణతోపాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని చిన్నయ్యవలస గ్రామంలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించామని బూర్జ ఆయుర్వేద వైద్యులు తెర్లి హేమాక్షి తెలిపారు.వాత వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులకు, చర్మరోగాలు, మలబద్ధకంకి సంబంధించి మందులు ఇవ్వటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్త, ఆయుర్వేద వైద్య సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

గొల్లగూడెంలో దోమల మందు పిచికారి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేకపల్లిలోని గొల్లగూడెం కాలనీ గ్రామమునందు రెండవ విడత దోమల మందు పిచికారి స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపీపీ కారం లక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా పరిశుభ్రత పాటించకపోతే దోమలు అభివృద్ధి చెంది డెంగ్యూ , మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రభుత్వం ద్వారా జ్వరాల నిర్మూలనకు దోమలను నివారించడానికి గ్రామపంచాయతీ ద్వారా స్ప్రేయింగ్ చేయించడం జరుగుతుందని దీనిని అందరూ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంకు సత్తిబాబు, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, పోడియం శ్రీరామమూర్తి, కమ్మసిచ్చు సత్యనారాయణ, నాలారపు ప్రకాష్ రావు, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

పాల్గొన్న ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం/సీతమ్మపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు జిల్లాలో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాలకొండ డివిజన్ సీతం పేటలో జరిగిన కార్యక్రమలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ పాల్గొనగా, పార్వతిపురం డివిజన్లోని గుచ్చిమి- జోగమ్మపేటల రిజర్వ్ రక్షిత అటవీ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ్‌చంద్ర, కురుపాం శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి, జిల్లా ఎస్పి ఎస్‌వి మాధవరెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి జీపిపి ప్రసూనలు పాల్గొన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయ కృష్ణ సీతంపేటలో మొక్కలను నాటగా., జోగంపేటలో పార్వతీపురం కురుపాం ఎమ్మెల్యేలు, మన్యం జిల్లా ఎస్పీ, జిల్లా అటవీశాఖ అధికారులు మొక్కలు నాటారు. జిల్లా కలెక్టరు శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం తోపాటు సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. వాతావరణ సమతుల్యానికి మొక్కలను విరివిగా పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ప్రతిఒక్కరు తమ జీవితంలో జరిగే వేడుకలకు గుర్తుగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ మొక్కలను పెంచడంతోపాటు సంరక్షణ చేయడం అందరూ అలవర్చుకోవాలన్నారు. గుచ్చిమి-జోగంపేట రక్షిత అటవీ ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి, ఎస్.పి. ఎస్ వి మాధవరెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి జీపిపి ప్రసూన, స్థానిక ప్రజాప్రతినిదులు, అధికారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. హెక్టారు ప్రాంతంలో వేయిమొక్కలు నాటారు. వనమహోత్సవం ప్రతిజ్ఞ చేసారు.

పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అటవీశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మనిషి మనుగడ ప్రకృతిపై ఆధారపడి ఉంటుందని, ప్రకృతి బాగుండాలంటే చెట్లు ఎక్కువగా ఉండాలన్నారు. మొక్కలు నాటి సంరక్షించుకోవడంతో పాటు, చెట్లను పరిరక్షించుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, పేపరు కోసం విరివిగా చెట్లను వాడుతున్నారని కావున పేపరు రీసైకిల్, తిరిగి వినియోగం విధానాన్ని అమలుచేయడం ద్వారా చెట్లనరికివేతను అరికట్టవచ్చని తెలిపారు. భవనాలు నిర్మాణపనులు చేపట్టేటప్పుడు నిర్మాణ ప్రాంగణంలో సాధ్యమైనంతవరకు

చెట్లను పరిరక్షించేవిధంగా నిర్మాణపనులు చేపట్టాలన్నారు. కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యం సాధించుటకు అడవులు, చెట్లు అవసరమని తెలిపారు. చెట్లను ఎక్కువగా పెంచుటద్వారా, అడవులను పరిరక్షించుకొనుటద్వారా సకాలంలో వర్షాలు పడతాయని, రుతువులు సక్రమంగా వస్తాయని, తద్వారా వ్యవసాయం దిగుబడులు పెరుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణ ప్రాంత ప్రజలకంటే ఆరోగ్యంగా ఉంటారని, అందుకు కారణం వారు ప్రకృతిలో జీవించడమేనన్నారు. మొక్కలు పెంచడంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఈ కార్యక్రమంలో యువతను భాగస్వామ్యం కల్పించాలన్నారు.

జిల్లాఫారెస్ట్ అధికారి జీపిపి ప్రసూన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగంగా ఈరోజు గుచిమి రక్షిత అటవీ ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో హెక్టారు ప్రాంతంలో వేయిమొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా అటవీ శాఖ ద్వారా నర్సరీలలో మొక్కలు పెంచి పెద్దఎత్తున మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. జోగంపేటలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కళ్యంపూడి.సింహాచలం, ఎంపీటీసీ చెల్లారపు జగదీష్, తహశీల్దార్ రాములమ్మ, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ,ఆర్ఐ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి అవినాష్, వెలుగు ఏపిఎం శ్రీరాములు నాయుడు, మండల విద్యాశాఖ అధికారులు సూరిదేముడు ,వెంకటరమణలు, ఐఆర్పి డబ్ల్యు డైరెక్టర్ ప్రకాష్, పాలకొండ సబ్ డివిజన్ ఫారెస్ట్ అధికారి వై. సంధం కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు వి వి ఎస్ ఎన్ రాజు, మణి కంటేసు,శాస్త్రి,రామారావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు మనోజ్ కుమార్, మహేంద్ర, నారాయణరావు, గంగ రాజు, దేవరాజు, సూర్య, అవతారం, శ్రీను,జోగంపేట సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ మధు, పార్వతీపురం రిషి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అటవీశాఖ ఎఫ్ఎస్ఓలు, ఎఫ్ డి ఓలు,

ఏబిఓలు, జిల్లాల్లోని అటవీశాఖ సిబ్బంది, సీతానగరం పోలీస్ సిబ్బంది, జోగంపేట సచివాలయ సిబ్బంది, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల విద్యార్థులు రిషి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. వీరితోపాటు టిడిపి జనసేన బిజెపి నాయకులు

సాల హరగోపాల్, దామినేని భాను ప్రసాద్,పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు,

జొన్నాడతేరేజమ్మ, కంకణాలపల్లి అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు, తెంటు వెంకట అప్పలనాయుడు, ఉడమల సూర్యనారాయణ, వంజరాపుగుంప స్వామినాయుడు, మూడడ్ల వెంకట నాయుడు, బలగ శ్రీనివాసరావు,తేలుచంద్రశేఖర్, బొన్నాడ సత్యనారాయణ,ఇజ్జాడ రాంబాబు,సబ్బాన జగన్నాథం, మర్రాపు శంకరరావు, కళ్యాణ బలరాం,బూరాడ చిరంజీవి, మరిశర్ల సంజీవినాయుడు, బొమ్మినాయినిలక్ష్మణరావు, గంగమ్మ, శ్రీనివాసరావు, పోల వెంకటనాయుడు, సత్యనారాయణ, బోను శ్రీనివాసరావు, చింతాడ సత్యనారాయణ,సాయి, జక్కుపకీరునాయుడు , తాన్న సత్యనారాయణ, మర్రాపు సత్యనారాయణ,మర్రాపు యోగేశ్వరరావు, భోగి గుప్తఆదిత్య పట్నాయక్ , బాలూ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి వ్యాఖ్యాతగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఆకుల రాజు వ్యవహరించారు.

చింతూరు : శుక్రవారం జరిగిన వనమహోత్సవం కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, గద్దం

సురేష్ కుమార్, ఆకోజు సుకాచారి, పసుపులేటి సాల్మన్ రాజు, ఓ.నరసింహారావు, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డివి ఎస్ఎస్ రమణారెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మడివి రాజు, కుంజా బాలకృష్ణ ఫారెస్ట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన

మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈరోజు దేవీపట్నం మండలం ఇందుకూరుపేట హైస్కూల్ నందు అటవీశాఖ అధికారులు ఫారెస్ట్ రెంజర్ దుర్గాకుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెడ్మాస్టర్, స్కూల్ యజమాన్యం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగ దేవీపట్నం మండల జనసేనపార్టీ అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు, మండల సీనియర్ నాయకులు పి.ఎస్.మూర్తి, కొండ్ల సురేష్‌రెడ్డి, కారం దుర్గాప్రసాద్, మండల టీడీపీ. బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని

మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అని పలువురు నాయకులు అధికారులు పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా వివిధ పార్టీల నాయకులు, అధికారులు వారి వారి కార్యాలయ ప్రాంగణాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతి శుభకార్యానికి మొక్కలు నాటే అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే చెట్లు నరికిన వెంటనే మొక్కలను నాటాలని అన్నారు. గాలి నీరు వెలుతురు, చెట్లు ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మారేడుమిల్లి నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ జిల్లా పరిషత్ హైస్కూల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునే విధంగా ప్రతి గ్రామంలో ప్రతి వ్యక్తి మొక్కలు నాటాలని, అడవులను కాపాడుకోవాలని, తెలిపారు. ముందుగాపర్యావరణంపరిరక్షణ, అడవుల అభివృద్ధి, వంటి అంశాలపై తొమ్మిదో తరగతి విద్యార్థులతో వ్యాచరచన పోటీలు నిర్వహించి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి అందజేశారు. అనంతరం సంపంగి, నేరేడు, మారేడు వంటి మొక్కలనునాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ

జాకబ్, చైర్మన్ జి. రవికుమార్, హెచ్ఎం నీలన్న, టిడిపి మండల ప్రెసిడెంట్ గురుకుశేష్ కుమార్, మాజీ టిడిపిమండల ప్రెసిడెంట్ బి శెట్టి అప్పాజీ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం వీరన్న రాజు,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె.కిషోర్ బాబు ఫారెస్ట్ గార్డులు ఎస్ అబ్రహం, ఎం సుబ్బారావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం : వనం మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో

కె.బాపన్న దొర మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరి రక్షించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈవో పీఆర్ డీ శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సీలేరు : జీకేవీధి మండలం దారకొండ, సీలేరులో వన మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. సీలేరు అటవీశాఖ రేంజ్ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో

మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక డిఎవి పాఠశాల, దారకొండ బాలుర ఆశ్రమ పాఠశాల, దారకొండ ఎంపిపి పాఠశాలలో వివిధ రకాలైన మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో దారకొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమచంద్ర, డిఏవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : శుక్రవారం రాజవొమ్మంగిలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు వవ మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో అటవీ శాఖాధికారుల ఆధ్వర్యంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జనసేన నాయకులు బోదిరెడ్డి త్రిమూర్తులు, టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు మొక్కలను నాటారు. రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రేంజర్ అబ్బాయిదొర, ఎంపిడిఓ యాదగిరీశ్వరవు, డిటి అల్లు సత్యనారాయణ, కూటమి నాయకులు, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించాలి : డిఐజి గోపీనాథ్ జెట్టి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రజలో పోలీసుశాఖ మీద నమ్మకాన్ని,ప్రతిష్టను పెంచే విధంగా బేసిక్ పోలీసింగ్ విదానాన్ని పోలీసు అధికారులు, సిబ్బంది అమలుపరచాలని విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టీ అన్నారు. విశాఖపట్నం రేంజ్ డిఐజి గా బాధ్యతలు చేపట్టిన తరువాత పార్వతీపురం వచ్చిన ఆయనకు జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, అదనపు ఎస్పీ డా., ఓ.దిలీప్ కిరణ్,పార్వతీపురం ఏఎస్పీ సురాన అంకిత మహవీర్, సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరీంగార్డు నుండి ఐపిఎస్ అధికారుల వరకు ఎంతో శ్రమించి, పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమటింపజేసారని,ఆ ప్రతిష్టను మరింతగా పెంచేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. పోలీసు స్టేషనుకు న్యాయం కోసం వచ్చే నిరుపేదలు, మహిళలు, వృద్ధులు పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారికి అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను శ్రద్ధతో విని, న్యాయం చేసేందుకు చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహార తీరులో మార్పులు చేసుకోవాలని, ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారి పట్ల సానుకూల దృక్పదంతో వ్యవహరించాలన్నారు. పోలీసు వ్యవస్థలో మార్పులు వచ్చినప్పటికీ నేరాల నియంత్రణలో గతంలో అవలంభించిన బేసిక్ పోలీసింగును మరిచిపోవద్దని, గ్రామ సందర్శనలు,

పెట్రోలింగు, రాత్రిబీట్లు, పగలు బీట్లు చేయాలని, గ్రామాల్లో చెడు నడత కలిగిన వ్యక్తులు, గ్రామాల్లోని ప్రధానమైన శాంతిభద్రతల సమస్యలు గురించి విచారణ చేయాలన్నారు. బేసిక్ పోలీసింగు చేయడం వలన ప్రజలకు మేలు జరుగుతుందని, నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. గతంలో సమోదైన నేరాల కంటే ప్రస్తుతం కొత్త తరహాలో నేరాలు నమోదవుతున్నాయని, వీటిని సవాళ్ళుగా తీసుకొని, పోలీసుల పని తీరు మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొత్త తరహాలో నమోదవుతున్న డ్రగ్స్, సైబరు నేరాలను దర్యాప్తు చేసేందుకు అవసరమైన మెళకువలను పోలీసు అధికారులు అందిపుచ్చుకోవాలన్నారు. అందుకు కాలానుగుణంగా వస్తున్న మార్పులను గమనిస్తూ, ఎప్పటికప్పుడు పని తీరును మెరుగుపర్చుకోవాలన్నారు. ఈ తరహా నేరాలను నియంత్రించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజల్లో చైతన్యం నింపేందుకు సోషల్ మీడియాను వినియోగించుకోవాలని అధికారులకు డిఐజి సూచించారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు చేపట్ట పాటు, ప్రజలకు మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతటా చేపట్టాలన్నారు.ముఖ్యంగా స్కూల్స్,కాలేజీలలో మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైమ్,రోడ్ సేఫ్టీ మీద అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి అన్నారు.ఈ నేర సమీక్ష సమావేశంలో పాలకొండ సబ్ డివిజన్ డిఎస్పీ జి.వి. కృష్ణారావు, ఎస్బి సిఐ సిఎచ్. లక్ష్మణ రావు,డి.సి.ఆర్.బి. సిఐ బి.ఎం.డి.ప్రసాద్ రావు, సోషల్ మీడియా, సైబర్ సెల్ సిఐ జి.డి.బాబు, ఏఆర్ ఆర్ఐ శ్రీరాములు, శ్రీనివాసరావు, జిల్లా సిఐ లు,ఎస్ఐ లు, పాల్గొన్నారు.

లక్ష్మీపురంసాయికాలనీ ముఖద్వారాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సాయినగర్ ప్రధాన వీధి ఆరంభములో కాలనీ కమిటీ పెద్దలు, గ్రామ నాయకులు సారధ్యంలో నిర్మించిన ముఖద్వారాన్ని (అర్చీ)ని మాజీ ఎమ్మెల్యే అలజింగి జోగారావు శుక్రవారం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే జోగారావును గ్రామ ప్రజలు, మహిళలు పూలమాలలు వేసి, హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ బాగున్నారా అని అందరినీ పేరు పేరునా ఆప్యాయంగా పలకరించి ఒక మంచి కార్యక్రమానికి తనను ఆహ్వానించి నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని మీరంతా కూడా సమిష్టిగా ఉండాలని కోరారు. గ్రామంలో ఈగొప్ప ఆర్చీని నిర్మించుకోవడంలో జోగారావు సహకారానికి గ్రామ కమిటీ పెద్దలు, నాయకులు, ప్రజలు అంతా సంతోషిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల, గ్రామ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఒకరోజు ముందుగానే సామాజిక పెన్షన్ నిర్ణయం శుభపరిణామం

తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం

విశాలాంధ్ర-చింతపల్లి : సెప్టెంబర్ నెలలో అందవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను లబ్ధిదారులు ఈనెల ఒకరోజు ముందుగానే అందుకోబోతుండడం ఎంతో అదృష్టమని తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిల పూర్ణచంద్రరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ లతో కలిసి శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లో పెన్షన్ లబ్ధిదారులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. గత వైకాపా ప్రభుత్వం పెన్షన్ పథకాన్ని ఏడాదికి 250 రూపాయలు చొప్పున పెంచుకుంటూ పోతే, నేటి ఎన్డీఏ కూటమి (తెదేపా) ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే కాక మూడు నెలల ముందు నుంచి పెంచిన పెన్షన్ పథకాన్ని అమలు చేసి చూపిందన్నారు. మరో అడుగు ముందుకేసి సెప్టెంబర్ నెలలో అందించవలసిన పెన్షన్ ను ఒకరోజు ముందుగానే అందించాలని నిర్ణయం తీసుకోవడం పెన్షన్ దారులపై ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని రుజువు చేస్తుందన్నారు. ఇటువంటి ప్రభుత్వంలో పెన్షన్ దారులకే గాక ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని అన్నారు.

గంజాయి సాగు, రవాణా నిర్మూలనే లక్ష్యంగా తనిఖీలు

కొర్రుబయలు కూడలిలో ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర-చింతపల్లి : గంజాయి సాగు, రవాణా నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర కశ్మీర్ కొర్రుబయలు (లంబసింగి) కూడలిలో పోలీసులు శుక్రవారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ ఆదేశాల మేరకు కొర్రుబయలు పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాగ్ స్క్వాడ్ తో వాహనాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడంతోపాటు, అనుమానితులను ప్రశ్నిస్తున్నారు, వారి వద్ద ఉన్న బ్యాగులను సైతం తనిఖీ చేస్తున్నారు.

సెప్టెంబర్ 5న జాబ్ మేలా

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5వ తేదీన సీతంపేట పీఎంఆర్సీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ పీవో వి.వి.రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో అమెజాన్ కంపెనీ పాల్గొంటుందని తెలిపారు. 300 ఉద్యోగాలకు ఇంటర్యూలు నిర్వహించి, ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ ఉద్యోగాలకు 10వ తరగతి పాసై, 18 నుండి 30 సంవత్సరాల వయస్సుగల పురుషులు మరియు స్త్రీలు అర్హులని తెలిపారు.అభ్యర్థులకు ఇంగ్లీష్ చదవడం వచ్చియుండాలి.ఈ జాబ్ మేళాకు అన్ని కులాల వారు అర్హులే అని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు 15,800 రూపాయలు జీతం పాటు అదనంగా ఇన్సెంటివ్ కూడా ఇవ్వబడును. నెలకి 22 రోజులు మాత్రమే పనిదినాలు, రోజుకి 10 గంటలు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులు నెల్లూరు సమీపంలో తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.పూర్తి వివరాలకు 9885108092 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

కంకిపాటి మోహన్‌రావు పడాల్‌కు సన్మానం

విశాలాంధ్ర-గూడెంకొత్త వీధి : గూడెం కొత్త వీధి పెద్దవలస జి టి డబ్ల్యూ ఆశ్రమ హైస్కూల్ లో స్కూల్అసిస్టెంట్ పనిచేస్తున్న కంకిపాటి మోహన్ రావు పడాల్ పదవి విరమణ కార్యక్రమం జి టి డబ్ల్యూ స్కూల్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. గూడెం కొత్త వీధి చింతపల్లి కొయ్యూరు జిమాడుగులు పాడేరు హుకుంపేట మండలాల నుండి స్కూలు ప్రధానోపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులు మిత్రులు, బంధువులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యి పుష్పగుచ్చం అందించి దూసుశాల్వాతో కంకిపాటి మోహన్ రావు పడాల, కృష్ణవేణి దంపతులను సన్మానించడం జరిగింది. తోటి ఉద్యోగస్తులు మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి మోహన్ రావు పడాల్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనే నా లక్ష్యం

మాజీ శాసనమండలి సభ్యులు డా. గాదె శ్రీనివాసులునాయుడు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలంలో ఆత్మీయ కలయిక పర్యటనలో భాగంగా 2025లో జరగబోయే ఉపాధ్యాయ శాసన మండలికి జరగబోయే ఎన్నికల్లో నన్ను శాసన మండలి సభ్యునిగా ఎన్నుకొంటే ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులను సీనియారిటీ ప్రకారం జూనియర్ లెక్చరర్లుగా, డిప్యూటీ ఈఓలుగా, డైట్ లెక్చరర్లుగా పదోన్నతులు ఇప్పించడానికి కృషి చేస్తానని మాజీ శాసన మండలి సభ్యులు డా. గాదె శ్రీనివాసులునాయుడు అన్నారు. సిపిఎస్ రద్దుకొరకు ఆయా సంఘాల నాయకులతో కలసి పనిచేస్తానని, జిఓ117 తప్పకుండా రద్దు చేయిస్తామని, శిశు సంరక్షణ సెలవులను సర్వీసులో ఎప్పుడైనా వాడుకొనేటట్లు చర్యలు తీసుకొంటామని, ఈహెచ్ఎస్ ద్వారా నేరుగా వైద్య సదుపాయం కార్పొరేట్ ఉద్యోగుల మాదిరిగా అందేటట్లు కృషి చేస్తానని శ్రీనివాసులు నాయుడు అన్నారు. ఉపాధ్యాయుల తల్లితండ్రులు మరణిస్తే కార్యక్రమం నిర్వహణ కోసం కనీసం 15 రోజులు ప్రత్యేక సెలవులు మంజూరు చేయిస్తానని, ప్రతీ ఉన్నత పాఠశాలల్లో రెండు మీడియంలు ఉండే విధంగా, ప్రాథమిక విద్య బలోపేతానికి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చర్యలు తీసుకునేటట్లు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని, సిబిఎస్ పాఠశాలలపై పున:సమీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కాగాన విజయ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంట శశికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శివప్రసాదరావు, రాష్ట్ర కార్యదర్శి జక్కు రామినాయుడు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భోగి రవికుమార్, జిల్లా కార్యదర్శి గుల్ల రామినాయుడు, పెంట గోపాలక్రిష్ణ, మండల అధ్యక్షులు బొత్స నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి లక్ష్మ నాయుడు, తాతబాబు, రాంబాబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. పార్వతీపురం మండలం నర్సిపురం, పెదబొండపల్లి, బందలుప్పి, డోకిశీల, తాళ్లబురిడి, ఎంఆర్ నగరం తదితర జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించి డా. గాదె శ్రీనివాసులు నాయుడు పిఆర్టీయు నాయకులు అమరపు సూర్యనారాయణ, కాగాన విజయ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

రెండవ అదనపు జిల్లా జడ్జి దామోదరరావు



విశాలాంధ్ర-బెలగాం : ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరికి అవగాహనా కలిగి ఉండాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు. శుక్రవారం 5కె రెడ్ రన్ మారథాన్ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాట్లు చేసిన ఎయిడ్స్ పై అవగాహనా సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, లైంగిక కార్యకలాపాల ద్వారా మాత్రమే వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. ఎయిడ్స్ కు చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. మందులు వాడుతూ బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం వల్ల వైరస్‌ను అదుపుచేస్తూ, దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించేందుకు మార్గాలు ఉన్నాయని అయన తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపడం నేరమని, వారు కూడా మనలాంటి వారేనని, ప్రేమగా మసలుకోవాలని సూచించారు. హెచ్ఐవీ ఉన్నవారికి వాడిన సూదులు, సిరంజిలను ఇతరులకు వాడడం, హెచ్ఐవీ సోకినవారి రక్తాన్ని మరొకరిని ఎక్కించడం ద్వారా హెచ్ఐవీ సోకుతుందన్నారు. దీనికి రక్తపరీక్ష ఒక్కటే మార్గమని, హెచ్ఐవీని ఎంత తొందరగా గుర్తిస్తే అంత తొందరగా వైరస్ లక్షణాలను తగ్గించే చికిత్స ప్రారంభించవచ్చని జడ్జి అన్నారు. యాంటీ రెట్రోవైరల్ థెరపీ (ఎ.ఆర్.టి) ద్వారా వైరస్ లక్షణాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. 5కె రెడ్ రన్ మారథాన్ లో పురుషుల విభాగంలో మొదటి బహుమతి ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థి జి. గౌరీశంకర్, రెండవ బహుమతి విద్యార్థి ఎస్. నరేంద్ర (ఎంఆర్ఎస్ ఎవిఎన్ కళాశాల), బాలికల విభాగంలో మొదటి బహుమతి ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థిని బి. రేణుక, రెండవ బహుమతి జిజె కళాశాల విద్యార్థిని అధికారి లలిత, ట్రాన్స్ జెండర్స్ విభాగంలో మొదటి బహుమతి ఎస్వీటి జూనియర్ కాలేజ్ విద్యార్థి మేకల నరేష్, రెండవ బహుమతి రాజీవ్ గాంధీ వృత్తి విద్యా జూనియర్ కళాశాల విద్యార్థి గౌడు రమేష్ గెలుపొందారు. మొదటి బహుమతిగా 7వేల రూపాయలు, రెండవ బహుమతిగా 4వేల రూపాయలను రెండవ అదనపు జిల్లా జడ్జి దామోదరరావు విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. గెలుపొందిన వారిని సెప్టెంబర్ 3వ తేదీన రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఎయిడ్స్ నియంత్రణాధికారి (డిఎల్ఎటిఓ) డా. ఎం. వినోద్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె జిల్లా సమన్వయ అధికారి డా. పి.ఎల్ రఘుకుమార్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడే పింఛన్ల పంపిణీ : కమిషనర్ శ్రీనివాస్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఎన్టీఆర్ బరోసా పింఛన్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం పంపిణీ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు తెలిపారు.పురపాలక సంఘ పరిధిలో అన్ని రకముల పింఛన్లు మొత్తం 5,500 గాను 2,37,62,000 రూపాయలను 1 సెప్టెంబర్, 2024 ఆదివారం సెలవు దినం కావడం వలన ఆగస్టు 31 శనివారం ఉదయం 5.30 నిమిషాలు నుంచి పింఛందరుని ఇంటి వద్దకు సచివాలయ సిబ్బందితో పింఛను పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు.కావున అందరూ పింఛనుదారులుకు ఇంటి వద్దనే ఉండవలసిందిగా కోరారు.ఎవరు కూడా పింఛను తీసుకొనుటకు వార్డు సచివాలయములకు రానవసరము లేదని తెలిపారు.శనివారం తీసుకొనుటకు వీలు లేని వారికి సెప్టెంబర్ 2వ తేదీన ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే శనివారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించడం జరుగుతుందని పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు హాజరుకావాలని కోరారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

నియోజకవర్గ సమన్వయకర్త మోహనరావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పార్వతీపురం నియోజకవర్గ సమన్వయకర్త ఆదాడ.మోహనరావు అన్నారు. అధినాయకుని పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా ఈ నెల 31వ తేదీన వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ నాయకులు అనిల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటన రక్తదాన శిబిరం, రెండవ తేదీన ప్రతీ ఇంటిముందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను జనసేన నాయకులు మెగా అభిమానులు తీసుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చందక అనిల్, పాటి. శ్రీనివాసరావు, రెడ్డి కరుణ, పిన్నింటి జయకృష్ణ, తులసీదాస్, సారిక శేఖర్, బొంగు సురేష్ కుమార్, దుర్గాసి రవి, కలగర్ల గణేష్ పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

మానసిక వ్యాధిగ్రస్తుల న్యాయ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-బెలగాం : మానసిక రోగులు, మానసిక వ్యాధిగ్రస్తుల హక్కులకు సంబంధించిన న్యాయ అవగాహన సదస్సును శుక్రవారం పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు, డెప్యూటీ డిఎం & హెచ్ఓ డా. టి. జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో స్థానిక ఐటిడిఏ గిరిజన సామాజిక భవనంలో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా జడ్జి దామోదరరావు మాట్లాడుతూ న్యాయ సేవల సంస్థలు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులను అతని మానసిక ఆరోగ్యం కారణంగా వివక్ష చూపకూడదని, వారు ఎలాంటి వివక్ష లేకుండా, ఇతరులతో సమాన ప్రాతిపదికన పరిగణించబడటానికి అర్హులని, చట్టం యొక్క సమాన రక్షణ, సమాన ప్రయోజనాలకు అర్హులని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని తెలిపారు. జిల్లా న్యాయ సేవల అధికారులు మరియు రాష్ట్ర న్యాయ సేవల అధికారులతో సంప్రదించి న్యాయ సేవల సంస్థలు మానసిక అనారోగ్యంతో నయమైన వ్యక్తులకు వారి పునరావాసం కోసం సహాయం చేస్తాయని తెలిపారు. అలాగే మానవ అక్రమ రవాణా, పనిచేసిన చోట లైంగిక వేధింపుల చట్టాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్ కె ప్రోగ్రాం అధికారి డా. రఘుకుమార్, నోడల్ అధికారి డా. మంతిని వినోద్ కుమార్, పిపి యూనిట్ వైద్యాధికారి డా.విజయమోహన్, డిఐఓ డా. నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండల కేంద్రంలో గల కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలో స్థానిక వైద్య సిబ్బంది శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పాఠశాలలోని గల విద్యార్థినిలకు ప్రస్తుత సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా ఉండే విధంగా జలుబు, దగ్గు, గజ్జి తామర వంటి వ్యాధులపై వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారిని అంబిక రమణి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం దృశ్య విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఆమె సూచించారు. ఎటువంటి వ్యాధి లక్షణాలు గ్రహించిన తక్షణమే ఆసుపత్రిని ఆశ్రయించాలని ఆమె కోరారు. కేజీబీవీ పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన జి.సి.డి.ఓ. సూర్య కుమారి"మండల కేంద్రంలోగల కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలను జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారిని (జి.సి.డి.ఓ) కే.సూర్య కుమారి శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాల నిర్వాహకులు విద్యార్థులకు అందిస్తున్న మెనూ, పాఠ్యాంశాల బోధనపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె వైద్య శిబి రానికి పాల్గొని మాట్లాడురు. వసతి గృహాల్లో కొలువుంటు విద్యానభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆరోగ్య మెరుపుకై ఇటువంటి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చక్కటి పరిమాణం అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ శౌరి, హెల్త్ అసిస్టెంట్ స్వామి ఆ పాఠశాల ప్రిన్సిపల్ భవాని వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

ఆర్వి నగర్ వైద్యాధికారి రాజా రవీంద్రనాథ్ చౌదరి

విశాలాంధ్ర-చింతపల్లి : వాతావరణ మార్పుల వలన వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజా రవీంద్రనాథ్ చౌదరి అన్నారు. ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జి.కె.వీధి-2 పరిధిలోని గొందిపల్లి, బోనంగిపల్లి గ్రామాలలో శుక్రవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాలలో వివిధ రుగ్మతలతో వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో 52 మందికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం, చర్మవ్యాధులతో బాధపడుతున్న అనేకమందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రాజా రవీంద్ర నాథ చౌదరి మాట్లాడుతూ వాతావరణ మార్పుల వలన సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత, కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, వేడి పదార్థాలు భుజించడం అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నపాటి దగ్గు, జలుబు ఉన్నప్పుడే సమీపంలోని ఆసుపత్రులకు వెళ్లి వైద్య సేవలు పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మంగలక్ష్మి, అనిల్, చిన్ని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందువులంతా సమైక్యంగా ఉండాలి

విశాలాంధ్ర-గంగవరం : సమాజంలో హిందువులంతా సమైక్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని విశ్వహిందూ పరిషత్ హిందూ సమ్మేళనంలో వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లిపూడి రామాలయంలో విశ్వహిందూ పరిషత్ హిందూ సమ్మేళనంజరిగింది. ఈసమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మందిర అర్చక పురోహితులు శివశంకర్, చిక్కం సత్యనారాయణ భావనారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలో భారతదేశ ఆధ్యాత్మిక దేశమని, భారతదేశంలో ఉన్న వారంతా హిందువులం అన్న భావం మర్చిపోయారని, మన మతం వదిలి పరమతంలోకి వెళ్లడం భారతదేశానికి శత్రువునీ తయారు చేయడమేనని వారన్నారు. సాంప్రదాయ పండుగలు ఎలా చేయాలో చూపించింది హిందూ మతమేనని, రాముడు జన్మించిన భూమిపై అరాచకాలు అసమానతలకు చోటు ఇవ్వకుండా హిందువులు ప్రవర్తించాలని వారు సూచించారు. గ్రామంలో ఉన్న దేవాలయాలకు ఒక్కరోజైనా వెళితే హిందుత్వం పెరుగుతుందని తెలిపారు. సనాతన ధర్మం కోసం హిందువులు అహర్నిశలు పాటుపడాలనీ అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రఖండ కార్యదర్శి వై ప్రసాద్, జిల్లా గోరక్షణ ప్రముఖ సన్యాసిరావు, బిజెపి మండల బీసీ సెల్ మోక్ష కడారి కృష్ణమూర్తి, సురేష్, అవసరాల సత్య వేణు గోపాల రామచంద్రరావు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

పివిజిటిల మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల కృషి

విశాలాంధ్ర-మారేడుమిల్లి : ఏజెన్సీలోని పిటీజిటిలకు జన్మన్ పథకం ద్వారా జీవనోపాదులు మెరుగుపరిచే విధంగా వివిధ రకాలైన మౌలిక సదుపాయాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శుక్రవారం మారేడుమిల్లి మండలం ఎ.యం.కోట గ్రామ సచివాలయంలో పివిజిటిలకు మౌలిక సదుపాయాలు. జీవన ఉపాధులు ఏర్పాటుచేసే గ్రామసభకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు కట్టా సింహాచలం ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని పిటిజిలకు రహదారులు, కరెంటు సౌకర్యం, జీవన ఉపాధులు ఏర్పాటు చేయటం, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు లేనివారికి జాబ్ కార్డు ఏర్పాటు చేయడం, త్రాగునీరు ఏర్పాటు చేయడం, గృహాలు ఏర్పాటు చేయడం,వైద్య సేవలు అందించే విధంగా భారత ప్రభుత్వం జన్మన్ పథకం ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని ప్రతి గ్రామంలోని పివిజిటిలను గుర్తించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రఘునందన్, డిఎల్డిఓ కె. కోటేశ్వరరావు, ఎంపీడీవో వీర కిషోర్, ఉపాధి పథకం ఏపీవో రెడ్డి బాబు, ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో వెంకట బైరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సురక్షిత మంచినీటి సౌకర్యం కొరకు సుమారు 25000 రూపాయలు విలువ కలిగిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ డొనేట్ చేయడం జరిగింది. ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు పేద ఇంటి ప్రజలకు పెళ్లిళ్లకు కానుకలు నగదు రూపంలో వస్తువు రూపేణ గాని ఇస్తారు. ప్రజల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ఎన్నెన్నో కార్యక్రమాలు ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ మరడ శ్రీనివాసరావుకి గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు ఉపయోగపడే పనులు చేస్తారని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

జాతీయ నేత్రధాన పక్షోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది శుక్రవారం జాతీయ నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానములలో నేత్రదానం మిన్న అనీ కంటి చూపు లేని వారికీ కంటి చూపును ప్రసాదించాలని సూచించారు. ఈర్యాలీలో పి.సమీరా పి.భద్రకాళి పి.హెచ్.ఎన్. ఎం.ఎం.పున్నమ్మ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

భోజనశాల లేమితో వర్షానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలోని కిల్లోగుడ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో వసతి గృహంలో భోజన శాల లేకపోవడంతో వర్షాకాలంలో విద్యార్థులు భోజనాలు పట్టుకోవడానికి తీవ్ర తంటాలు పడాల్సిన పరిస్థితి వస్తుంది. శుక్రవారం మధ్యాహ్నం భోజన సమయంలో కిల్లోగుడలో భారీ వర్షం కురిసింది. భోజనశాల లేక విద్యార్థులు ఆ వర్షంలో తలకు ప్లేట్లు, ఉన్నవారు గొడవలు అడ్డుగా పెట్టుకొని తడుస్తూ క్యూలైన్‌లో నిలబడి భోజనాలు పట్టుకున్న ఫోటో స్థానిక విశాలాంధ్ర కంట పడింది. భోజనశాల సౌకర్యం లేకపోవడంతో వర్షాకాలంలో నిత్యం ఇదే పరిస్థితి ఏర్పడుతుందనీ విద్యార్థులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పాఠశాలలో భోజనశాల ఏర్పాటు చేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా రామభద్రరాజు

విశాలాంధ్ర - సీలేరు : ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్(సివిల్)గా కె.రామభద్రరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఈగా విధులు నిర్వహించిన కెకెవి.ప్రశాంత్ కుమార్‌ను విజయవాడ విద్యుత్ సౌధా కార్యాలయానికి బదిలీ అయ్యారు. కాగా విజయవాడ విద్యుత్ సౌదాలో ఈఈగా విధులు నిర్వహిస్తున్న కె.రామభద్ర రాజును జెన్‌కో ఉన్నతాధికారులు ఇక్కడ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పదోన్నతి కల్పిస్తూ సీలేరు కాంప్లెక్స్ ఎస్ఈగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆయన వెంటనే సీలేరు కాంప్లెక్స్ ఎస్ఈగా జాయిన్ కాకపోవడంతో ఇప్పటి వరకు పంప్డ్ స్టోరేజీ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డికి సీలేరు కాంప్లెక్స్ ఇన్‌చార్జ్ ఎస్ఈగా కొనసాగారు. ఈమేరకు శుక్రవారం రామభద్రరాజు బాధ్యతలు స్వీకరించారు.

మొర్రిగూడలో నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలోని మొర్రిగూడ గ్రామంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిల్లోగూడ వైద్య అధికారి డాక్టర్ కే.కుమర్‌రత్నా మాట్లాడుతూ దానంలోని నేత్రదానం చాలా గొప్పదని ఆయన చెప్పారు. అనంతరం విద్యార్థులచే నేత్రదానం మా గొప్పదనం అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆఫ్తమిక్ అధికారి పి.వి.కే అప్పారావ్, హేచ్.వి జానకమ్మ ఆ గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగం ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక టీకా కార్యక్రమం పకడ్బందీగా అమలుచేయాలి

విశాలాంధ్ర-బెలగాం : సార్వత్రిక టీకా కార్యక్రమం(యుఐపి) ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ ఎం.నారాయణరావు స్పష్టం చేశారు. ఈమేరకు వైద్యాదికారులకు, సిహెచ్వి, ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులకు గిరిమిత్ర సమావేశ మందిరంలో రీఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణను డబ్ల్యుహెచ్ఓ సర్వలెన్స్ వైద్యాధికారి డా. జాన్ జూడ్ జాషువా పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. ఇమ్యునైజేషన్ షెడ్యూల్ లో చిన్న పిల్లలకు, గర్భిణీలకు నిర్దేశించిన సమయంలో టీకాలు వేయాలని, తద్వారా క్షయ, పోలియో మైలిటీస్, మీజిల్స్, రూబెల్లా, డిఫ్తీరియా, కోరింతదగ్గు, దనుర్వాతం మొదలగు పది రకాల వ్యాధులకు గురికాకుండా నిరోధించ వచ్చని అన్నారు. ఐదేళ్లలోపు పిల్లల్లో మీజిల్స్, రుబెల్ల సోకకుండా రెండు సార్లు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి అని, విద్యార్థుల్లో డిఫ్తీరియా రాకుండా 10, 16ఏళ్ళ వయస్సులో టిడి వ్యాక్సిన్ వేయాలన్నారు. టీకా పూర్తైన తర్వాత ఆరోజు ఆరోగ్య పర్యవేక్షణ ఉండాలన్నారు. దద్దుర్లతో కూడిన జ్వరం, ఎఎఫ్‌పి లక్షణాలు గుర్తిస్తే వెంటనే తెలియజేసి వారి నుండి నమూనాలు సేకరించాలన్నారు. ప్రతీ పిల్లవాని టీకా జాబితా ఆన్లైన్ తప్పనిసరి అన్నారు. అనంతరం పలు ఆరోగ్య కార్యక్రమాలపై ప్రోగ్రాం అధికారులు సమీక్ష చేశారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి.జగన్మోహన్‌రావు మాట్లాడుతూ రక్తహీనత, సీజనల్ వ్యాదులు ఎక్కువగా గుర్తించిన గ్రామాల్లో సంబంధిత శాఖల సమన్వయంతో నివారణ చర్యలు, ఆరోగ్య వృద్ధి చెందే అంశాలపై విశ్లేషించి అమలు జరపాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు మరింత అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్ కె ప్రోగ్రాం అధికారి డా. రఘుకుమార్, నోడల్ అధికారి డా. ఎం. వినోద్ కుమార్, పిపి యూనిట్ వైద్యాధికారి డా.విజయమోహన్, ఎస్ఓ శంకర్, వివిడి కన్సల్టెంట్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి

విశాలాంధ్ర-అనంతగిరి : అనంతగిరి మండల సమావేశం ఎంపీపీ శెట్టి నీలవేణి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన పలు అంశాలపై చర్చించారు. గుమ్మకోట గురుకుల పాఠశాల నిర్వహణపై ఎంపీపీ శెట్టి నీలవేణి, జడ్పిటిసి దీసరి గంగరాజు, స్థానిక ఎంపీటీసీ తవిటినాయుడు, సర్పంచ్ అప్పారావు తదితరులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు కనీస ప్రోటోకాల్ పాటించడం లేదని అదే విధంగా పాఠశాల నిర్వహణ పైన పలు ఆరోపణలు ఉన్నాయని వారు పేర్కొన్నారు .దీనిపై పాఠశాల విద్యార్థులకు సరుకుల సరఫరా చేస్తున్న వెండర్ విధానంపై సైతం విచారణ చేపట్టాలని సభలో తీర్మానించారు. అదేవిధంగా మనలో విద్యాశాఖ పనితీరుపై సభ్యులు తీవ్రంగా మండిపడ్డారు. ప్రాథమిక పాఠశాలలో చాలామంది ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని పర్యవేక్షణ లోపం కనిపిస్తుందని అభ్యంతర వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు కృషి చేయాలని సూచించారు మరమ్మతులు నిర్మాణాలకు ప్రతి సర్పంచ్ ఎంపిటిసిల వద్ద ప్రతిపాదనను తీసుకొని అధికారులకు పంపాలని ఎస్ఎంఎస్ అధికారులకు సూచించారు. పాడేరు జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు ఈ సేవలో ఎంపీపీ నీలవేణి కోరారు. ఎస్ కోట నుంచి పాడేరు వరకు దేవరపల్లి నుంచి పినకోట మీదుగా పాడేరు కు బస్సు సదుపాయం కల్పించాలని కోరారు. 104 అనంతగిరిలో అందుబాటులో ఉంటూ మిగతా ప్రాంతాలకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి గంగరాజు సమావేశంలో డిమాండ్ చేశారు. సభకు హాజరు కాని పినకోట భీమవరం వైద్యాదికారులు గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులపై చర్యలకు సిఫారసు చేస్తూ తీర్మానం చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ డిప్యూటీ తాసిల్దార్ మాణిక్యం ఏటి డబ్ల్యు ఓ వెంకటరమణ ఎంఈఓ బాలాజీ ఏవో ఉమామహేశ్వరి వైస్ ఎంపీపీలు జయవర్ధని శకుంతల ఎంపిటిసి సభ్యులు జయశ్రీ, మిథుల, తవిటినాయుడు, అశోక్, సన్యాసిరావు శ్రావణి, తిరుపతమ్మ సర్పంచులు అప్పారావు సన్యాసిరావు రూతు రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కషాయాలతో అధిక దిగుబడులు

రైతు సాధికార సంస్థ ప్రతినిధి జయనరసింహ దేవ్

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : ప్రకృతి వ్యవసాయ సాగులో సామూహిక కషాయాలతో అధిక దిగుబడి సాధ్యమని రైతు సాధికారిక సంస్థ ప్రతినిధి జయ నరసింహ దేవ్ తెలిపారు. శుక్రవారం నాడు మండలంలోని టీ కే జమ్ము గ్రామంలో 60మంది రైతులతో నీమాస్త్రం, అగ్నిస్త్రం, దశపర్ని కశాయాలు తయారు చేయించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితోఎక్కువ దిగుబడులు సాధించడం, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడం, వాటిని ఉత్పత్తిదారులు, వినియోగదారులు వినియోగించుకోవడం వలన ఆరోగ్యాలు బాగుపడతాయన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని ,ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వర్షాలు అనుకూలంగా ఉండడం వల్ల పంటలకు పురుగులు, తెగుళ్ల సోకే అవకాశం ఉన్నందున రైతుల నష్టపోయే ప్రమాదం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా రసం పీల్చే పురుగులకు,కాండం, కాయ తొలుచు పురుగులకు, అగ్గి తెగులకు, బూడిదలకు, చిన్నచిన్న పురుగులకు, పెద్దపెద్ద పురుగులకు ఈ కషాయాలు ఉపయోగించుకోవడం వలన ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు. మిత్రపురుగులు వల్ల ఏవిధంగా నష్టం సంభవించదని, శత్రు పురుగులు మాత్రమే నివారణ జరుగుతుందన్నారు. పదిరకాల ఆకులు, ఆవు మూత్రం, పేడ, పచ్చిమిర్చి ,వెల్లుల్లి, పొగాకు కాడలు, మొదలగు పదార్థాలుతో తయారు చేసుకొని, నీటిలో కలిపి పంటలపై ప్రయోగించుకోవడం వలన ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు. ఏవిధమైన పంట నష్టం జరగదని, ప్రతి కార్యకర్త రైతులకు అందుబాటులో ఉండి తగు సూచనలు సలహాలు అందిస్తూ రైతులు యొక్క ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, రైతు భరోసా కేంద్రంలోని సేవలు, సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకొని రైతులు ఆర్థిక స్వలంబన సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని సూచించారు. గ్రామంలోని రైతులు అందరూ ఈవిధంగా చేసుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ జి.అన్నపూర్ణ, దేవి ప్రసాద్, సిబ్బంది సూర్యనారాయణ మోహన్ దాస్, సర్పంచ్ అడ్డాకుల సుందర్రావు రైతులు అడ్డాకుల శంకరరావు, లక్ష్మణరావు, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ బ్యాంకును సద్వినియోగపరచుకోండి

మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ పిన్నింటి

విశాలాంధ్ర-పాచిపెంట : మారుమూల మండలమైన పాచిపెంట మండలానికి నేషనల్ బ్యాంక్ అయినా బ్యాంక్ ఆఫ్ బరోడా రావడం ఆనందదాయకమని బ్యాంకు సేవలను సద్వినియోగపరుచుకోవాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు అన్నారు మండల కేంద్రమైన పాచి పెంట ఏపీజీవీబీ బ్యాంక్ ప్రక్కన శుక్రవారం బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరువాత నేషనల్ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా మన గ్రామంలో ప్రారంభించడం ఆనందదాయకమని అన్నారు. పాచిపెంట గ్రామంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రారంభించాలని ఎన్నోసార్లు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని మా అభ్యర్థన మేరకు ఈక్కడ బ్యాంకు ను ప్రారంభించడం శుభ పరిణామమని అన్నారు. బ్యాంకుతోపాటు లాకర్ సదుపాయం ఏటీఎం సదుపాయం సేవలను అందించడం జరుగుతుందని వీటిని వినియోగదారులు సద్వినియోగ ‘పరచుకొని బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట సర్పంచ్ సంతోషి మాజీ ఎంపీపీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు మిర్చి వలస సర్పంచ్ ప్రతినిధి కొత్తల పోలి నాయుడు పాచిపెంట వైస్ సర్పంచ్ పళ్ళెడ వెంకటరమణ తో పాటు బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ పిఎం పఠాన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సాలుంకే సతీష్ బ్రాంచ్ మేనేజర్ కే.భానుప్రతాప్‌తోపాటు పాలువురు వినియోగదారులు పాల్గొన్నారు.

హరితాంధ్రప్రదేశ్ కోసం అందరం భాగస్వామ్యం కావాలి : ఎంపీపీ



విశాలాంధ్ర-గంగవరం : రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు అందరం భాగస్వాములు కావాలని మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పోక్స్ పేట అటవీ రేంజ్ అధికారి కరుణాకర్ ఆధ్వర్యంలో75 వ వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జడ్పిటిసి బేబీ రత్నం మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటి వద్ద పచ్చదనం సింగారించుకొనేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు కాలనీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రేంజ్ అధికారి కరుణాకర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల కలిగే ఉపయోగాలను,మొక్కల గురించి అవగాహన కల్పించారు. తొలిత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాసరావు, ఎంపీడీవో బి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ గంగాదేవి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కే కృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ ఎంపీటీసీ కే బుల్లియమ్మ, సర్పంచ్ కె అక్కమ్మ,జనసేన పార్టీ అధ్యక్షుడుకే సిద్దు,బిజెపి నాయకులు కే వెంకటేశ్వర్లు దొర, మొల్లేరులో జరిగిన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పాము అర్జున డిప్యూటీ రేంజ్ ఆఫీసర్సుజాత,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు బీ నూకరాజు, అప్పారావు, వరలక్ష్మి, ఎఫ్‌బిఓలు జగదీష్, సుభద్ర, పద్మ, మాణిక్యం, శ్రీను, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన హోటల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి

విశాలాంధ్ర-బలిజీపేట : మండల కేంద్రములోగల నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ భోజన హెూటల్ ను శుక్రవారం నాడు మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ప్రారంభం చేశారు.నిర్వాహకులు పలగర దాసు కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపార అభివృద్ధి సమృద్ధిగా జరగాలి అని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిదులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులుపాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో వాలంటీర్ల చేతివాటం

మండలంలో బయటపడ్డ అవినీతి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : మండలంలో 2023-24 సంవత్సరం పెంక్షన్ల పంపిణీలో అవినీతి జరిగిందని సామాజిక తనిఖీలో బయటపడినట్లు స్థానిక ఎంపిడిఓ యదగిరేశ్వర రావు తెలిపారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మండలంలో సుమారు 14లక్షల రూపాయల పెంక్షన్లకు సంబంధించిన సొమ్మును రీకవరి చేయాలని ఆడిట్ అధికారులు తనకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కాగా చికిలింత పంచాయితిలో చనిపోయిన వారి పేరిట అక్కడి వాలంటీర్స్ సుమారు 3లక్షల రూపాయలు కాజేశారని,అలాగే జడ్డంగి పంచాయితిలో చనిపోయిన వారిపేరిట అక్కడి వాలంటీర్లు సుమారు లక్ష రూపాయలు కాజేశారని, వారిపై దర్యాప్తు జరిపి సొమ్ము రీకవరికి తగు చర్యలు చేపడతామని తెలిపారు.

3న జాబ్ మేలా

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్థానిక శ్రీవెంకటేశ్వర గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆవరణలో సెప్టెంబర్ 3వ తేదీన జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యూ.సాయికుమార్ తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.10వ తరగతి చదివి 18 నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగ యువతి, యువకులకు కె.ఎల్ గ్రూప్-అమెజాన్ కంపెనీకి అర్హులని ఆయన వివరించారు. వింటా లాబ్స్ కంపెనీ, మంజుశ్రీ టెక్నో ప్యాక్ కంపెనీలకు ఇంటర్మీడియట్, బి ఎస్సీ కెమిస్ట్రీ చదివిన 18 నుండి 27 సంవత్సరాల వయస్సు కలిగిన యువకులకు అర్హులన్నారు. జాబ్ మేళకు కంపెనీ ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీకి ఎంపిక చేసుకోవడం జరుగుతుందని సాయికుమార్ తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలను స్కిల్ యూనివర్స్ ఏపీ ఎస్ఎస్‌డిసి వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. రిఫరెన్స్ నెంబర్‌తో పాటుగా రెస్యూమే, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబ్ మేలా జరుగు ప్రదేశంలో హాజరుకావాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కోరారు. వివరాలకు 6305110947, 9494777553 ఫోన్ నంబరుకు సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.